بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ      نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ      وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

## Summary of Friday Sermon Huzur-e-Anwar 25.12.2015 (Telugu)

**అల్లాహ్ తఆలా నిర్ణయము తప్పక పూర్తగును. శత్రువుల అసూయ చూపులు పడుచున్నను అతడు తన జమాఅత్‌ను పెంచుచు పోవును. ఈ విషయము ఒక రకంగా మనకు చాలా సంతోషకరమనుటలో ఎలాంటి సందేహము లేదు. కాని వెంటనే ఇది మనకు మన బాధ్యతలను కూడ గుర్తు చేయును. మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసిన విషయమును జ్ఞప్తికి తెచ్చును.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 25.12.2015 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

ఈ రోజులలో ఖాదియాన్‌లో జల్స సాలానా (వార్షిక సభ) జరుగుచున్నది. రేపటి నుండి ఖాదియాన్ జల్స సాలానా ప్రారంభమగును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నగరములో జరుగుచున్నందున ఈ సభకు ప్రత్యేక గుర్తింపు గలదు. అల్లాహ్ తఆలా అనుమతి ద్వారా వారీ సభను ప్రారంభించిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు వివిధ ఖుత్బాలలో, ప్రసంగాలలో జల్స సాలానా పేరున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలము గురించి, జమాఅత్ ఆరంభ కాలము గురించి తెలిపినారు. ఇప్పుడు నేను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు కథనముల ఆధారముగా కొన్ని విషయములను తెలిపెదను. ఇది క్రీ॥శ॥ 1936 సం॥ విషయము. అప్పుడు నా వయసు 8 సం॥లు యుండవచ్చును. అక్కడ గుమికూడిన వారి చుట్టు నేను ఆడుకొనేవాడినని నాకు గుర్తున్నది. ఆ కాలము గురించి నాకు చాలా ఆశ్చర్యకరమైన విషయముగా యుండెను. ఒక దరీ పరచియుండెను. దానిపై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూర్చొనియుండిరి. వారి చుట్టు మిత్రులు కూర్చొనియుండిరి. జల్స సాలానా పేరున వారు గుమికూడిరి. నూట యాభై లేదా పావు తక్కువ రెండు వందలు లేదా పిల్లలను కలిపి రెండున్నర వందల మంది పట్టికను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రచురించిరి కూడ. నాకు గుర్తున్నంత వరకు రెండు మూడు సార్లు ఆ దరీ స్థలము మార్చబడెను. నేడు జల్స ఉద్దేశముతో ఖాదియాన్‌కు చేరినవారు ఆ స్థితిని అంచనా వేయలేరు. ఇప్పుడు పక్కా ప్రహరీ గొడతో నిర్మించబడిన ఒక విశాల సభా ప్రాంగణము అందుబాటులో యున్నది. అందులో కూడ వివిధ సౌకర్యములు ఏర్పాటు చేయుటకు కృషి చేయబడుచున్నది. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు 1936లో ఈ విషయమును ప్రస్తావించుచున్నప్పటి విషయమిది. అనంతరం దేశ విభజన సమయము వరకు అనేక విశాలత ఏర్పడెను. విభజన తరువాత ఖాదియాన్‌లో దారుల్ మసీహ్, దాని చుట్టు ప్రక్కల వరకు మాత్రమే అహ్మదీయులు పరిమితమైన రోజులు కూడ వచ్చెను. కొన్ని వందలు తప్ప అందరు (వలస) ప్రస్థానము చేయవలసి వచ్చెను. అక్కడ మిగిలిపోయిన కొందరు అహ్మదీయులు కూడ చాలా బలహీనంగా యుండిరి. కాని నేడు అక్కడ ఖాదియాన్‌లో చాలా విశాలము ఏర్పడినది. చరిత్ర పుటలను పరిశీలించినచో అల్లాహ్ తఆలా అనుగ్రహములు కురిసినట్లు కనిపించును. రబ్వా నివాసులు కూడ ఈ రోజులలో ఎంతో వ్యాకులతతో యున్నారు కావచ్చును. పరిస్థితులు సదా ఒకే విధముగా యుండవని వారు గుర్తుంచుకోవలెను. ఇన్షాఅల్లాహ్

తఆలా అక్కడి పరిస్థితులు కూడ మారును. ఉత్సాహములు కూడ ఏర్పడును. కాని రబ్వా నివాసులు దుఆల వైపు శ్రద్ధ వహించవలెను. పాకిస్థాన్ నివాసులు కూడ దుఆల వైపు శ్రద్ధ వహించవలెను. అల్లాహ్ తఆలా ఇట్లు ప్రవచించెను. వఅన్తుముల్ ఆలౌన ఇన్ కున్తెమ్ ముమినీన్ అనగా బలహీనత ప్రదర్శించకుము. దుఃఖించకుము. మీరు విశ్వాసులుగా యున్నచో మీరే విజయులగుదురు.

విశ్వాసములో పెరిగినచో, దుఆలపై అధిక శ్రద్ధ వహించి అల్లాహ్ తఆలా శుభములను ఆకర్షించినచో పరిస్థితులు మారును. ఒక అరబ్ 25, 30 కోట్ల మందిలోని ప్రపంచములో (అప్పటి ప్రపంచ జానాభా) రెండు రెండున్నర వందల మంది పెద్దలు సమావేశమైరి. శత్రువు వంచుటకు ప్రయత్నించదలచిన ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకమును వంచనివ్వమను ఉద్దేశమును సంకల్పించుచు ప్రోగైరి. దానిని పట్టుకొని నిటారుగా యుంచుచు తమను తాము అంతము చేసుకొందుము కాని దానిని వంచనివ్వమని సంకల్పించిరి. ఈ ఒక అరబ్ 25 కోట్ల మంది సముద్రమును ఎదురించుటకు రెండు రెండున్నర వందల బలహీనులైన వ్యక్తులు త్యాగము చేయుటకు వచ్చిరి. 1895, 96 సం॥లోని అనుచరుల ముఖములో బదర్ అనుచరుల ముఖములోని వ్రాసినదే వ్రాసియుండెను.

ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం నిస్సందేహముగా మేము బలహీనంగా యున్నాము, శత్రువు శక్తివంతులుగా యున్నారు అయినను మీరు ఆందోళన చెందకండి మా శవములను దాటనిదే శత్రువు మీ వద్దకు చేరలేదని బదర్ అనుచరులు అనిరి. వారు మానవులు కాదు సజీవ శవములని వారి ముఖములు చెప్పుచుండెను. తమ ఉనికితో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవము, వారి ధర్మమును స్థాపించుటకు ఒక చివరి ప్రయత్నము కొరకు గుమికూడిరి. చూపరులు వారిని చూచి నవ్వుచుండిరి. చూపరులు వారిని అవహేళన చేయుచుండిరి. వీరే పని చేయుదురని ఆశ్చర్యపడుచుండిరి. అసలు విషయము ప్రేమ. ఇది మానవుని తెలివిపై ముసుగు వేయును. ప్రేమ కూడ ఊహించని త్యాగములను కూడ మానవుడు సమర్పించును. ఆ రెండు, రెండున్నర వందల మంది ప్రోగై వారి హృదయము నుండి వెలువడిన రక్తము అల్లాహ్ తఆలా ఆస్థానములో రోధించెను. ఆ రెండు, రెండున్నర వందల మంది రోధనల ఫలితమును మీరు చూచుచున్నారని అప్పుడు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు తన ముందు కూర్చున్న కొన్ని వేల మందితో అనిరి. ఇదే మైదానములో వారి రోధనలు యుండెను. ఖాదియాన్‌లోని ఇదే మైదానములో కూర్చొనియున్న మీరు ఆ రెండు, రెండున్నర వందల మంది రోధన ఫలితమే. నేను చెప్పినట్లు నేడు ఖాదియాన్ సభా ప్రాంగణము మరింత విశాలమైనది. సభలో పాల్గొను స్త్రీ, పురుషులందరితో నేను చెప్పునదేమనగా అన్ని వసతులు గల ఒక విశాల మైదానములో ఒక్క భాషలోనే కాదు, అక్కడి కూర్చొని యున్న వివిధ జాతుల వారి వివిధ భాషలలో ధన్వనులు వినిపించుచున్నవి. తమ హక్కులు హరించబడిన వారు కూడ అనగా పాకిస్థాన్ నుండి వచ్చినవారు అక్కడున్నారు. వారందరు తమలో ఆ విశ్వాసము, విశ్వసనీయతను కలిగించుకొనుము. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఉదహరించిన ఆ రెండు వందల మందిలో యున్న అల్లాహ్ తఆలాతో సంబంధమును ఏర్పరచుకొనుము. ఆ రెండు, రెండున్నర వందల విత్తనములు, గింజలు తమ ప్రభావము చూపినచో ఈ కార్యమును ముందుకు కొనసాగించుట విశ్వాసములో పెరుగుట మన బాధ్యత. అల్లాహ్ తఆలా వాగ్దానము ప్రకారము విజయము మనదే. ఇన్షాఅల్లాహ్. నేడు ప్రపంచ జనాభా 7 అరబ్ 30 కోట్లని అందురు. నేడు కూడ మన సంఖ్య ప్రపంచమును పోల్చినచో మన వసతుల ప్రకారము చాలా తక్కువే. కాని మన తాత ముత్తాతలు చేసిన కార్యమునే మనము చేయవలెను. మన లక్ష్యము చాలా పెద్దది, దానిని పొందవలెనని ప్రతి అహ్మదీ గుర్తుంచుకోవలెను. ఈ రోజులలో అధికముగా దుఆలు చేయగలరని

ఖాదియాన్ సభలో పాల్గొనువారందరు కూడ గుర్తుంచుకోవలెను.

తమ అందమును చూపు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంకేతములు వేలాది, సాక్ష్యములు ఊహకందని విధముగా యున్నవని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ప్రస్తావించిరి. ఒక దైవవాణిని ప్రస్తావించుచు వార్లినిరి. యాతీక మిన్ కుల్లి ఫజ్జిన్ అమీఖ్ వ యాతూన్ మిన్ కుల్లి ఫజ్జిన్ అమీఖ్. అనగా దూర దూరము నుండి ప్రజలు నీ వద్దకు వత్తరు. దూర దూరము నుండి నీకు కానుకలు వచ్చును. ఆతిథ్యమిచ్చుటకు అవసరమగు వస్తువులు వచ్చును. అధికముగా ప్రజలు వచ్చినందున వారు వచ్చిన రహదారులు గుంతలమయం అగును. ఇట్లనిరి. ఇదొక గొప్ప సంకేతము. ఈ గొప్ప సంకేతము గురించి ఎప్పుడు వార్త అందించబడెను. ఆ స్థితిని చూచినవారు నేడు కూడ యున్నారు. ఈ దైవవాణి అందినప్పుడు ఏ స్థితి యుండెనో దానిని చూచేవారే నేడు కూడ యున్నారు. ఇట్లనిరి. నా వయసు తక్కువే యుండెను. కాని ఆ దృశ్యము నేటికి గుర్తున్నది. ఇప్పుడు మదర్సా యున్న చోట మురుగు నీళ్లుండేది. అక్కడ మలినము, వ్యర్థము యుండేది. అంతకు ముందు కూడ ఖాదియాన్‌లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను ఎవరు గుర్తు పట్టేవారు కాదు. అల్లాహ్ తఆలా నీ వద్దకు దూర దూరము నుండి వచ్చి కానుకలు సమర్పింతురని అల్లాహ్ తఆలా వాగ్దానము చేసెను. ఇది ఆలోచించవలసిన విషయము. నేడు మనము ఖాదియాన్ దృశ్యమును చూచినచో ప్రపంచములోని 20, 25 దేశముల నుండి ప్రజలు అక్కడికి చేరుకున్నారు. అల్లాహ్ తఆలా అనుగ్రహముతో క్రొత్త క్రొత్త భవనములు నిర్మించబడుచున్నవి.

జల్సా సాలానా ఆతిథ్యము గురించి ఒక దైవవాణిని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ప్రస్తావించుచు ఇట్లనిరి. నాకు గుర్తున్న ప్రకారము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవితములోని చివరి సభలో మొత్తం ఏడు వందల మంది యుండిరి. రాత్రి మూడు గం॥ల వరకు భోజనము లభించనటువంటి ఇబ్బందికర పరిస్థితి ఏర్పడెను. కొందరి వ్యక్తులకే కాక వారికి కూడ దైవవాణి అందెను. యాఅయ్యుహన్నబియ్యు అత్‌యిముల్ జాయిఅ వల్‌ముతిర్ అనగా ఓ సందేశహరుడా! ఆకలి, బాధలో యున్నవారికి భోజనము తినిపించుము. అతిథులు ఉదయం 3:00 గం॥ల వరకు సత్రము ముందు నిలబడినారు, కాని భోజనము లభించలేదని ఉదయం తెలిసినది. కనుక వెంటనే దేగులను ఎక్కించి వారికి భోజనము తినిపించగలరని వారనిరి.

ఒకప్పుడు 7 వందల మందికి కూడ భోజనము ఏర్పాటు చేయుట కష్టమయ్యెను. నేడు అల్లాహ్ తఆలా కృపానుసారము అల్లాహ్ తఆలా అనుగ్రహముల దృశ్యము ఎట్లున్నదనగా వివిధ జాతుల వేలాది మంది ఖాదియాన్‌లో గుమికూడినారు. వారి స్వభావము ప్రకారము ఆహారము కూడ వండించుచున్నారు. ఆతిథ్యము కూడ అందుచున్నది. ప్రపంచములోని ఇతర సభలలో కూడ ఇటులనే జరుగుచున్నది.

అల్లాహ్ తఆలా సహాయము, సహకార గొప్ప సంకేతమిది. ఏ జమాఅత్‌లకు అతని సహకారము అందునో అవి ఇటులనే అభివృద్ధి చెందును. శత్రువుని దృష్టిలో ముళ్లుల వలె కుచ్చుకుంటారు కూడ. శత్రువులు కూడ శత్రుత్వములో పెరుగుదురు. అల్లాహ్ తఆలా నిర్ణయము తప్పక పూర్తగును. శత్రువుల అసూయ చూపులు పడుచున్నను అతడు తన జమాఅత్‌ను పెంచుచు పోవును. ఈ విషయము ఒక రకంగా మనకు చాలా సంతోషకరమనుటలో ఎలాంటి సందేహము లేదు. కాని వెంటనే ఇది మనకు మన బాధ్యతలను కూడ గుర్తు చేయును. మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసిన విషయమును జ్ఞప్తికి తెచ్చును. అనంతరం చూడుము ఉపఖండం భారత్, పాకిస్థాన్‌లోనే కాదు నేడు ప్రపంచములోని రెండు వందలకు పైగా దేశములలో జమాఅత్ పెరుగుచున్నది, అభివృద్ధి చెందుచున్నది. అల్లాహ్ తఆలా చేసిన తీర్మాణము తప్పక విజయమగును. ఇన్షాఅల్లాహ్. జమాఅత్ అభివృద్ధి చెందుచున్నది, ఇన్షాఅల్లాహ్ చెందును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపయోగకరమైన ఒక

దైవవాణి యుండెను. దీనికి మనము ఏదేని ప్రత్యేక అర్థము చెప్పలేము. అది ఎప్పుడు, ఎలా పూర్తి అగునో మనకు తెలియదు. "(లంగర్) సత్రము ఎత్తివేయుము" అని ఆ దైవవాణి గలదు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. లంగర్ అనగా పడవల లంగర్ అయినచో అనగా నీటిలో నిలుపుటకు లంగర్ వేయబడును. బయటికి వెళ్లి దైవ సందేశము ప్రతి చోట అందించుమని దీని అర్థమగును. లంగర్ అనగా బాహ్య సత్రమని భావించినచో అతిథులు అధికముగా వచ్చునందున ఆహార ఏర్పాట్లు చేయుట అసాధ్యమైనది. కనుక తమ ఆహార, దుప్పట్ల ఏర్పాట్లు స్వయముగా చేసుకోగలరని దీని అర్థమగును. ఈ రెండు అర్థముల నుండి ఏ అర్థమును కూడ మనము ప్రత్యేకించలేము. సమయమును కూడ విధించలేము. ఎవరి సంఘటన అని ఊహించలేము. అతిథులకు విడిది ఏర్పాట్లు చేసే స్థోమతి వున్నంత వరకు వస్సి మకానక అనగా మీరు మీ గృహమును విస్తరించుము, అతిథులకు సౌకర్యములు ఏర్పాటు చేయుము అను ఆదేశము మనకు గలదు. కనుక ఇందుకు ఖాదియాన్‌లో ఇంకా ఎక్కడెక్కడ ఇతర జమాఅత్‌లు యున్నవో అక్కడక్కడ విడిది కొరకు తాత్కాలిక, శాశ్వత ఏర్పాట్లు చేయుచుండవలెను. అల్లాహ్ తఆలా కృపానుసారము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం దైవవాణి వస్సి మకానక ప్రకారము తమ గృహములో కూడ చాలా విస్తారము ఏర్పడుచున్నది. క్రొత్త క్రొత్త అతిథి గృహములు, భవనములు నిర్మించబడినవి. సాధ్యమైనంత వరకు సౌకర్యములు ఏర్పాటు చేయబడుచున్నవి. ఏది ఏమైనప్పటికి స్వగృహ సౌకర్యములు కాలేవు. కనుక ఏర్పాటు చేసిన వసతులలో యుంటూ సభకు వచ్చే అసలు ఉద్దేశమును పూర్తి చేయవలెనని అతిథులు కూడ గుర్తుంచుకోవలెను. ఆతిథ్యము లేదా విడిది వసతులను మాత్రమే చూడకుము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరో కోరిక, దైవవాణిని ప్రస్తావించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా ఇట్లనిరి. జమాఅత్ మిత్రులందరు సభకు వచ్చి ప్రోగు కావలెనని, ఈ రోజులలో చేయబడు అల్లాహ్ తఆలా స్మరణను వినిపించుట లేదా వినుటలో చేరవలెనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కోరుకునేవారు.

నేడు మనము చూచినచో ప్రపంచములోని అనేక దేశముల నుండి ప్రజలు అక్కడ ఖాదియాన్ చేరుకుంటున్నారు. మన జమాఅత్ అధిక భాగము ఇప్పుడు ఖాదియాన్‌లో యున్నదని వారనిరి. ఇప్పుడు భారత దేశము, పాకిస్థాన్‌లోని పురుషులలో అధికులు జల్స సాలానా సందర్భమున ఖాదియాన్‌నకు చేరగలరు. కనుక ఈ రోజులలో ఖాదియాన్ యదార్థమైన అవసరము, పరిష్కరించలేని సాకు లేనిదే రాకపోవడం ఆజ్ఞ పట్ల అవిధేయతయే కాదు తమ సంతానముపై దౌర్జన్యము చేయుట అగును. సభకు రావలెనను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆదేశము పట్ల అవిధేయత వహించుటయే కాక తమ సంతానముపై కూడ దౌర్జన్యము చేయుట అగును. భారతీయ అహ్మదీయులు ప్రత్యేకంగా ప్రయత్నించి ఖాదియాన్‌కు రావలెను. భవిష్యత్తులో అమెరికాలో యున్న మన అహ్మదీయులు ధనవంతులైనచో రాక, పోకలకు డబ్బులు ఖర్చు చేయగలిగినచో హజ్‌తో పాటు ఒకటి రెండు సార్లు వార్షిక సభ ఖాదియాన్‌కు కూడ తప్పక రావలెను. ఎందుకనగా ఖాదియాన్‌లో విద్యాపరమైన శుభములు కలుగును. ఆతిథ్యమిచ్చేవారు కూడ పూర్తిగా కృషి చేసి అన్ని విధాలా మర్యాదలు చేయుటకు ప్రయత్నించవలెను. సంతోషముగా కొన్ని బాధలను భరించుము, ఒకరు విశ్వాసము పోగొట్టుకునే రీతిలో వ్యవహరించకూడదు. చాలా దుఆలు చేయుము.

❋❋❋

BOOK POST (PRINTED MATTER)

To,
..........................................................................
..........................................................................
..........................................................................